ప్రజాభూమి
కాకినాడ

## కాకినాడ ఐడిఏ ఆధ్వర్యంలో"ప్రపంచ గ్లకోమా " దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



స్థానిక రామారావుపేట లో ఉన్న జయంతి కంటి ఆసుపత్రి లో ప్రపంచ గ్లాకోమా దినోత్సవం సంధర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి ,గ్లకోమా పైన అవగాహన కల్పించారు. కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ" గ్లకోమా (గ్లాకమా ) అనేది ఒక రకమైన కంటి వ్యాధి అని. ప్రస్తుతం ఈ వ్యాధికి మంచి వైద్యము అందుబాటులోకి వచ్చిందని. (గ్లకోమా) పైకేమీ అనుమానం రానీయకుండానే క్రమంగా చూపును హరించేస్తుందని అన్నారు.ప్రముఖ కంటి వైద్య నిపుణులు డా శ్రీకాంత్ మాట్లాడుతూ"సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని,గ్లాకోమా ఒక సంక్లిష్టమైనది కంటి పరిస్థితి అని,కంటి లోపల ఉండే ఈ ఒత్తిడి కంటిలోపలి దృష్టి నాడిని దెబ్బతీస్తుందని, ఇది కంటి నుండి మెదడుకు దృశ్య సమాచారాన్ని ప్రసారం చేయడానికి బాధ్యత వహిస్తుందనిబీ చికిత్స చేయకుండా వదిలేస్తే, గ్లాకోమా ప్రగతిశీల మరియు కోలుకోలేని దృష్టిని కోల్పోయేలా చేసి, చివరికి అంధత్వానికి దారితీస్తుందని అన్నారు.ఈ కార్యక్రమం లో డా జయంతి, డా చైతన్య, డా సిరాజ్, డా శ్రీవల్లి పాల్గొన్నారు.

## ఫోక్సో చట్టంపై మహిళలకు అవగాహన ఉండాలి

ప్రజాభూమి గండేపల్లి.



మండల కేంద్రమైన . గ్రామంలో మండల మహిళా సమాఖ్య కార్యాలయం లో బుధవారం మండల మరియు గ్రామ సమాఖ్య ప్రతినిధులకు,వివొఎ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమం పడాల చారిటబల్ ట్రస్ట్ మరియు డిఆర్ డి ఎ వారి సంయుక్త ఆధ్వర్యంలో మహిళల యొక్క చట్టాలు మరియు చిన్న పిల్లలపై జరుగుతున్న హత్యచారాలు మరియు ఫోక్సొ చట్టం యొక్క విధివిదానాలు సమాజం లో చిన్న పిల్లలపై జరుగుతున్న అన్యాయాలు గురించి మహిళలు తప్పనిసరిగా అవగహన కలిగి ఉండాలి అని అన్నారు.పవర్ పాయింట్ ప్రజంటెషన్ ద్వారా అందరికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ హెచ్ డి జండర్ ఎపిఎం అనిల్, గండేపల్లి ఏపీఎం సన్యాసిరావు, పడాల చారిటబల్ ట్రస్ట్ సిబ్బంది,గ్రామసమాఖ్య ప్రతినిధులు, సిసిలు,అకౌంటెంట్ వివొఎ లు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై శిక్షణ

ప్రజా భూమి గండేపల్లి .



రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఆదేశాల మేరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు ఎమ్మార్వో ఆర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలోబుధవారం రబీ–24 –25 సీజన్ కు గాను ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహణ పై ధాన్యం కొనుగోలు సిబ్బందికి,రైతు సేవా కేంద్రాల వ్యవసాయ,ఉద్యాన సహాయకులుకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం పౌరసరఫరాల శాఖ వారు నిర్వహించారు.ఈ సందర్భంగా టెక్నికల్ ఇంజనీర్ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ధాన్యం రవాణా వాహనాలు నమోదు మరియు రైతు వారి కొనుగోలు ప్రక్రియ పై అవగాహన కల్పించారు. ఎమ్ఎల్ఓ పాయింట్ ఇన్చార్జి చక్రి మాట్లాడుతూ ధాన్యం నాణ్యత ప్రమాణాలు నిర్ధారణ పై వివరాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏఓ సద్గురుమూర్తి, సివిల్ సప్లై పర్సన్ వీరాస్వామి, వీఆర్వోలు పాల్గొన్నారు.

## వంద శాతం పన్నుల వసూళ్లు జరగాలి: ఎంపీడీవో నాతి బుజ్జి

ప్రజా భూమి గండేపల్లి .



మార్చి నెల ముగిసే లోపు వంద శాతం పన్నుల వసూళ్ళు జరగాలని పన్నుల వసూళ్లలో అలసత్వం చూపరాదని ఎంపీడీవో నాతి బుజ్జి పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు.ప్రజా ఫిర్యాదు పరిష్కార వేదిక ద్వారా వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంలో ఫిర్యాదుదారుని ఫీడ్ బ్యాక్ తీసుకొనుటపై జిల్లా కేంద్రం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన శిక్షణా తరగతులకు పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.ట్రైనింగ్ అనంతరం కార్యదర్శులతో సమావేశం నిర్వహించి, జిల్లా కలక్టర్ ఆదేశాల ప్రకారం సిటిజెన్ ఫీడ్ బ్యాక్ నమోదుకు సంబందించిన ముఖ్య సూచనలు ఎంపీడీఓ తెలిపారు . మరియు ప్రభుత్వ ప్రైవేట్ ప్రజా భాగస్వామ్యం ద్వారా పేదరిక నిర్మూలన కోసం ఉద్దేశించిన %ూ%4 సర్వే మరియు గ్రామ సచివాలయం ద్వారా జరుగుతున్న ఇతర సర్వే లను సమీక్షించారు.మార్చి నెలాఖరు నాటికి వంద శాతం పన్నుల వసూళ్లు జరగాలనీ, ఇంటి ఇంటికి చెత్త సేకరణ పై అవగాహన కల్పించాలనీ, మార్చి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమం లో బాగంగా ప్లాస్టిక్ వినియోగం తగ్గించేలా విస్తృత ప్రచారం కల్పించాలని, వేసవిలో మంచి నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపి ఆర్డీ కె చంద్ర శేఖర్,ఏఓ చంద్రరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## తామరాడలో సిసి రోడ్డు శంకుస్థాపనలో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం తామరాడ గ్రామంలో ఎంపీటీసీ నిధులతో జనసేన ఎంపీటీసీ గోకేడ రాజా తామరాడ కొబ్బరి తోట కాలనీలో వేస్తున్న సిసి రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ కార్యక్రమంలో తామరాడ గ్రామ సర్పంచ్ తోట అయ్యన్న, ఎంపీటీసీ గోకేడ సత్యనారాయణ, గోకేడ ప్రసాద్, కాయల మణికంత, సత్యంశెట్టి గణేష్,పసుపులేటి శివ, ద్వారపూరెడ్డి కృష్ణ, పెదిరెడ్డి రాంబాబు, గెడ్డం దుర్గా, గోడి ప్రసాద్ ఇతరులు పాల్గొన్నారు



## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం

### కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



సమన్వయ సమావేశం నిర్వహించారు జనసేన పార్టీ ఆవిర్భావ బహిరంగ సభ బందోబస్తు ఏర్పాట్లలో భాగంగా జిల్లాలోని వివిధ శాఖల ఉన్నతాధికారులు, లారీ యూనియన్ లీడర్స్ తో సమావేశం నిర్వహించిన కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ పిఠాపురం మండలం చిత్రాడ గ్రామం లో మర్చి 14 తేది న జరగబోయే జనసేన ఆవిర్భావ దినోత్సవము సందర్భంగా,బుధవారం ఉదయం కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, వారి ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న వివిధ శాఖల ఉన్నతాధికారులు, యూనియన్ లీడర్లతో జిల్లా పోలీస్ కార్యాలయం నందు కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశమునకు వైద్య ఆరోగ్య విభాగం, రోడ్డు అండ్ భవనములు విభాగం, అగ్నిమాపక శాఖ, ఆర్టీసీ, విద్యుత్ శాఖ, నేషనల్ హైవే, లారీ అసోసియేషన్ మరియు ఆటో యూనియన్ల నుండి హాజరయ్యారు.ఈ జనసేన ఆవిర్భావ బహిరంగ సభకు పెద్ద ఎత్తున జనసేన కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రజలకు శాంతిభద్రతలు మరియు ట్రాఫిక్ పరంగా ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేటట్లు, శాఖల మధ్య సమన్వయం ఉండుటకు ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.ఈ సమావేశమునకు అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, కాకినాడ, పెద్దాపురం సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, డి ఎస్ పి ఏ ఆర్ శ్రీ హరి రావు, జిల్లా కార్యాలయాల్లో వివిధ భాగాల ఇన్స్పెక్టర్లు,లారీ యూనియన్ అసోసియేషన్, ఆటో యూనియన్ లీడర్లు పాల్గొన్నారు.

## దాల్వ సాగు కోత దశకు ధాన్యం కొనుగోలు సిబ్బంది అందరూ రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి.

### రబీ సీజన్ కు సంబంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలపై శిక్షణా కార్యక్రమం.. ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





ఏలేశ్వరం మండల వ్యవసాయ అధికారి బి.జ్యోతి ఆధ్వర్యంలో రబీ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల అధ్యక్షులు గొల్లపల్లి నరసింహమూర్తి(బుజ్జి)ఈ శిక్షణా కార్యక్రమం ను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం దాల్వా సాగు కోత దశకు చేరుకున్నందున ధాన్యం కొనుగోలు సిబ్బంది అందరూ రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించి ప్రతీ రైతూ కనీస మద్దతు ధర పొందే విధంగా సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి ఎం.ఎస్.ఒ జి.రవి సివిల్ సప్లై డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ ఎస్.దుర్గాప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్ సివిల్ సప్లై పి. నాగ ప్రసాద్ , అన్ని గ్రామాల వి.ఆర్.ఓ లు , రైతు సేవా కేంద్రాల ఇంచార్జులు, ధాన్యం కొనుగోలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు బీసీ కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహాయం

ప్రజాభూమి ప్రతినిధి ప్రతిపాడు




ప్రత్తిపాడు నియోజకవర్గం శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ఆదేశాల మేరకు ప్రత్తిపాడులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాత్రికేయ సమావేశం నిర్వహించిన ప్రత్తిపాడు మండల టిడిపి నాయకులు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా ఆర్థికముగా వెనుకబడిన మహిళలకు స్వయం ఉపాధి పథకం క్రింద కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. టైలరింగ్ లో ఆశక్తి గల మహిళలందరూ స్థానిక సచివాలయంలో గానీ, మీసేవలో గానీ అప్లై చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు టైలరింగ్ లో నిష్ణాతులైన వారితో శిక్షణ ఇప్పించి, అనంతరం ఉచితముగా కుట్టు మిషన్లు అందజేస్తారని తెలిపారు. అర్హతలు ఈ క్రింది విధంగా ఉండాలన్నారు. మహిళా లబ్ధిదారులకు 18 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు వారై ఉండాలన్నారు రైస్ కార్డు కలిగి ఉండాలి. కమ్యూనిటీ సర్టిఫికెట్ కలిగి ఉండాలన్నారు.ఆధార్ కార్డు మరియు మొబైల్ ఉండాలి.ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు కొమ్ముల కన్నబాబు మండల పార్టీ అధ్యక్షులు అమరాది వెంకట్రావు మండల పార్టీ సెక్రటరీ జంకల పకీరు , ఏలూరు సర్పంచ్ రొంగల సత్తిబాబు సుబ్బారెడ్డి సాగర్ నీటి సంఘం అధ్యక్షులు ఇళ్ళ అప్పారావు , టిడిపి నాయకులు బొల్లు కొండబాబు మిరియాల శ్రీను , అడ్డాల త్రిమూర్తులు , గోకవరం సర్పంచ్ వనపర్తి నాగేశ్వరావు , దాట్ల అప్పన్నబాబు దాట్ల కృష్ణబాబు , బొల్లు వెంకటేశ్వర రావు తూము కొండబాబు జువ్విన తిరుపతిరావు రావూరి తాతాజీ మదినే దొరబాబు సుంకర సోమరాజు, పోలిశెట్టి శ్రీను పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం మహిళా సాధికారత తో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది

### ఏలేశ్వరం మండలాధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





కూటమి ప్రభుత్వం మహిళల సాధికారతతో వారి ఆర్థిక స్వలంబనకు అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టినట్లు ఏలేశ్వరం మండలాధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి బుధవారం వెల్లడించారు. ఆయన అధ్యక్షతన స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విలేకరుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గొల్లపల్లి మాట్లాడుతూ 18 సంవత్సరాలనుండి 50 సంవత్సరాల లోపు మహిళలకు కుట్టు శిక్షణ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందన్నారు. శిక్షణ అనంతరం ఉచితంగా వారికి మిషన్లను అందజేయడం జరుగుతుందన్నారు. ఇందుకుగాను లబ్ధిదారులైన మహిళలకు రేషన్ కార్డు కమ్యూనిటీ సర్టిఫికెట్ ఆధార్ కార్డు మొబైల్ నెంబరు ఉండాలన్నారు. టైలరింగ్ లో ఆసక్తిగల మహిళలందరూ స్థానిక సచివాలయాల్లో గాని మీసేవ కేంద్రాలలో గాని దరఖాస్తు చేసుకోవచ్చన్నారు టైలరింగ్ లో నిష్ణులైన వారి ద్వారా మహిళకు కుట్టు శిక్షణలో శిక్షణ ఇవ్వబడుతుందని నరసింహమూర్తి వెల్లడించారు. సమావేశం అనంతరం నూతనంగా ఏలేశ్వరం మండల పత్రిక విలేకర్ల అధ్యక్షుడు ఉపాధ్యక్షులైన స్వర్ణ పూడి శ్రీనివాసరావుని కోరాడ శ్రీనివాసరావులకు దుస్సాలు కప్పి గొల్లపల్లి నరసింహమూర్తి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బుద్ధ ఈశ్వరరావు కొప్పుల బాబ్జి బస్వా ప్రసాద్ పలువురు ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

## నాలుగు మండలాల జనసైనికులతో సమావేశం నిర్వహించిన ఆవిర్భావ సభ కోఆర్డినేటర్లు, తుమ్మలపల్లి రమేష్

### నియోజకవర్గ నుంచి 20వేల మంది హాజరవుతామన్న తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట





జగంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం జి.రాగంపేట శివారున పరిణయ ఫంక్షన్ హాల్ లో జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభకు సంబంధించి జగ్గంపేట నియోజకవర్గ నాలుగు మండల జనసైనికులు సమాయత్తం చేయడానికి ఆవిర్భావ సభ జగ్గంపేట నియోజకవర్గం కోఆర్డినేటర్లు గాంధీ, శ్యాం సుధాకర్ రావు ఆధ్వర్యంలో మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పర్యవేక్షణలో ఈ రోజు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కోఆర్డినేటర్లు మార్చి 14న జరిగే ఆవిర్భావ సభకు నాలుగు మండల జనసైనికులతో విడివిడిగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆవిర్భావ సభకు భారీ జనాల్ని తరలించడానికి జనసైనికులకు దిశా నిర్దేశం చేశారు. కోఆర్డినేటర్ అయిన అక్కల గాంధీ మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో మొన్న 8 వ తారీఖున నిర్వహించిన నియోజకవర్గ స్థాయి మీటింగ్ అత్యంత అద్భుతంగా తుమ్మలపల్లి రమేష్ గారు నిర్వహించారు అని, అలాగే నియోజకవర్గ ప్రజలను జనసైనికులను జనసేన కార్యకర్తలను ఆవిర్భావ సభకు తరలించడానికి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ భారీ స్థాయిలో వాహనాలు ఏర్పాటు చేస్తున్నారు కాబట్టి జన సైనికులు అందరూ కూడా తుమ్మలపల్లి రమేష్ గారి నాయకత్వంలో 14 వ తారీఖున భారీ స్థాయిలో పిఠాపురం కదిలి రావాలని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారి ఆవిర్భావ సభ ఒక పండగ వాతావరణం జరుపుకోవడానికి పవన్ కళ్యాణ్ గారు ప్రతి ఒక్కరిని పేరుపేరునా ఆహ్వానిస్తున్నారని, అలాగే జగ్గంపేట నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో జన సైనికులు ఇంటింటికి వెళ్లి అందరిని ప్రజల్ని ఆహ్వానిస్తున్నారని, ఆవిర్భావ సభకు జగంపేట నియోజకవర్గం నుంచి 20వేల మంది హాజరవుతామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు అక్కల గాంధీ, శ్యామ్ సుధాకర్ రావు, మరిసే రామకృష్ణ, ఉలిసి ఐ రాజు, సింగలూరి రాందీపు, గోకవరం మండల టౌన్ ప్రెసిడెంట్ మురళీకృష్ణ, అరినే రాజేష్,ఎంపీటీసీ దొడ్డ శ్రీను, ఎల్లపు దొరబాబు,సీనియర్ నాయకులు కంచే కోటీ, నల్లల శివ, గంధం ప్రభాకర్,కాకిలేటి బాబ్జి,దేగల విజయ్,శివరామకృష్ణ, మిరియాల గాంధీ, నాని, గంటా తేజ, సత్తి సోమరాజు, పితాని వీరబాబు ఇతర నాయకులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ సమన్వయ నూతన కమిటీలను ఏర్పాటు.

### తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ టీ కే విశ్వేశ్వర్ రెడ్డి వెల్లడి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టీ.కే. విశ్వేశ్వర రెడ్డి అధ్యక్షతన అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సత్తి కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ సమీక్ష సమావేశం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో జరిగింది.ఈ సమీక్ష సమావేశంలో పార్టీని వివిధ స్థాయిలలో ఏ విధంగా బలపరిచి గ్రామ గ్రామానికి గడపగడపకి కాంగ్రెస్ పార్టీని చేరువ ఏ విధంగా చేయాలి ప్రజల్లోకి కాంగ్రెస్ పార్టీని ఏ విధంగా మళ్లీ ఎస్టాబ్లిష్మెంట్ చేయాలి 2029 లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు బలపరిచేటట్లు ప్రజల సహకారంతో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీని ఏ విధంగా అధికారంలోకి తీసుకురావాలి అనే అంశాలపై చర్చించి అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో వివిధ కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి అన్నారు. బిక్కవోలు, రంగంపేట బ్లాక్ 1 ప్రెసిడెంట్ గా కరి రామకృష్ణారెడ్డి ని, అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ చైర్మన్ గా కె.వి.రెడ్డి ని, వైస్ చైర్మన్ గా కోనాల రాజారెడ్డి ని, అనపర్తి మండల క్రిస్టియన్ సెల్ ప్రెసిడెంట్ గా పి. జాన్ ని, కాంగ్రెస్ పార్టీ స్టేట్ క్రిస్టియన్ జనరల్ సెక్రటరీగా కె. వేగానందం ని, జిల్లా క్రిస్టియన్ సెల్ చైర్మన్ గా వి. నతానియల్ గారిని, అనపర్తి నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ చైర్మన్ గా గుండపు ఏసు ని, బిక్కవోలు మండల క్రిస్టియన్ సెల్ చైర్మన్ గా జి. చెన్నయ్య లను ఎన్నుకోవడం జరిగింది అని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పీకే విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు .

